**పత్రికా ప్రకటన** **కాకినాడ, తేదీ: 04-09-2020**

- రీసర్వేకు ముందస్తు సన్నద్ధత

- త్వరితగతిన పెండింగ్ రెవెన్యూ దరఖాస్తుల పరిష్కారం

- జాయింట్ కలెక్టర్ (రెవెన్యూ) జి.లక్ష్మీశ

భూ రికార్డుల ప్యూరిఫికేషన్, రీ సర్వేలకు సంబంధించి ముందస్తు కార్యాచరణ ప్రణాళికను అమలుచేస్తున్నట్లు జాయింట్ కలెక్టర్ (రెవెన్యూ) జి.లక్ష్మీశ తెలిపారు. రెవెన్యూ సేవలకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను త్వరితగతిన పూర్తిచేయనున్నట్లు వెల్లడించారు. శుక్రవారం వెలగపూడి నుంచి ఆటో మ్యుటేషన్, భూ రికార్డుల ప్యూరిఫికేషన్ (పీవోఎల్ఆర్), రీసర్వే, ఈ-అజమాయిషీ తదితర అంశాలపై వీడియో కాన్ఫెరెన్సు ద్వారా ఉప ముఖ్యమంత్రి, రెవెన్యూ శాఖా మంత్రి ధర్మాన కృష్ణదాస్ ఉన్నతాధికారులతో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ వీసీకి కలెక్టరేట్ నుంచి జాయింట్ కలెక్టర్ లక్ష్మీశ, జిల్లా రెవెన్యూ అధికారి సీహెచ్ సత్తిబాబు తదితరులు హాజరయ్యారు. ఎఫ్-లైన్, ఎఫ్ఎంబీ డిజిటైజేషన్ తదితరాలకు సంబంధించి పెండింగ్‌లో ఉన్నవాటిని త్వరితగతిన పూర్తిచేయనున్నట్లు లక్ష్మీశ తెలిపారు. రెవెన్యూ విభాగానికి సంబంధించిన స్పందన దరఖాస్తులను నిర్దిష్ట కాల పరిమితి (ఎస్ఎల్ ఏ)లోగా గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా పరిష్కరించనున్నట్లు వెల్లడించారు. పేదలకు ఇళ్ల పట్టాల పంపిణీకి ముందస్తు సన్నద్ధతతో ఉన్నట్లు చెప్పారు. గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా మీసేవ రెవెన్యూ సర్వీసుల సంఖ్యను పెంచేందుకు కృషిచేస్తున్నట్లు వెల్లడించారు.

(సమాచార శాఖ చే జారీ)